# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**

తండ్రి చెప్పింది విని కిరణ్ ఆశ్చర్యపోయాడు. ఒకింత నమ్మలేకపోయాడు కూడా అమితాశ్చర్యంతో-


"ఏమిటి! నాన్నగారూ మీరు చెబుతోంది నిజమా?'' అన్నాడు.

"నిజమే! నేను నీతో అబద్ధమెందుకు చెబుతాను'' అన్నారు సుధామూర్తిగారు.

సుధామూర్తిగారి చిన్ననాటి స్నేహితుడు రామలింగేశ్వరరావు తన పలుకుబడితో తమ ఆఫీసులోనే జాబ్ వేయిస్తానన్నారు కిరణ్‌కి. దానికి గాను ఫార్మాలిటీగా ఇంటర్వ్యూ కూడా జరిపించారు. ఆ జాబ్‌కి ఇప్పుడు మూడులక్షల రూపాయలు ఆ ఆఫీసు వాళ్లు డిమాండ్ చేస్తున్నారని, ఎవరిస్తే వాళ్లకే ఇస్తామంటున్నారని తండ్రి నోటివెంట విని కిరణ్ నమ్మలే

## తానొవ్వక నొప్పించక...

-విశ్వనాథ గణపతిరావు



## కష్టపడి...

"నీ వాలకం చూస్తుంటే చాలా కష్టపడి పైకి వచ్చినట్లు కన్పిస్తున్నావు. నిజమేనా?" అడిగాడు ఇంటర్వ్యూ అధికారి.

"ఔను నిజమే సార్. లిఫ్ట్ ఆన్ చేయబోయేలోపల కరెంట్ పోయింది. ఇక విధిలేక చాలా కష్టపడి మెట్లెక్కి పైకి వచ్చాను సార్" అమాయకంగా జవాబిచ్చాడు నిరుద్యోగి.

## బాధ

"ఏంట్రా! ఎందుకలా విచారంగా వున్నావు? ఎంత బాధ కలిగించే విషయమైనా వెంటనే మరచిపోవడం మంచిది" సానుభూతిగా సలహా ఇచ్చాడు సుబ్బారావు.

"అబ్బా! నిజమైన స్నేహితుడివి అంటే నువ్వేరా. చాలా మంచి సలహా ఇచ్చావు. అలాగే తప్పకుండా మరచిపోతానురా" సంతోషంగా చెప్పాడు అప్పారావు.

"ఇంతకూ ఏ విషయం గురించి బాధపడుతున్నావు?" అడిగాడు సుబ్బారావు.

"నీ దగ్గర తీసుకున్న అప్పు గురించేరా?" మెల్లగా చెప్పాడు అప్పారావు.


**-ఎస్.కె.దుర్గ** (క్యాతూరు)

## కారణం?

"విడుదలైన మూడువందల థియేటర్లలోనూ మీ సినిమా దారుణంగా అట్టర్‌ఫ్లాప్ అవడానికి కారణం?"

"ఆ థియేటర్లన్నీ వాస్తుకు పూర్తిగా విరుద్ధంగా కట్టడంవల్లనే మా సినిమా ఫ్లాప్ అయింది."

**-విశ్వతేజ** (చంద్రవరం)




కపోయాడు.

"ఇదేమిటి నాన్నగారూ! అంకుల్ ఆ జాబ్ నాకు ఇప్పిస్తానంటేనేగా నేను ఆ ఇంటర్వ్యూకి అటెండ్ అయ్యాను. ఇప్పుడిలా మాటమార్చి..."

"ఆయన మాత్రం ఏం చేస్తార్రా? ఇప్పించాలనే అనుకున్నారు. కానీ వాళ్ళ ఆఫీసు వాళ్ళు అలా డిమాండ్ చేస్తారనుకోలేదు. పై పెచ్చు ఏడాదిలో ఆ డబ్బు మొత్తం రాబట్టుకోగలిగే జాబ్‌కి ఈ మాత్రం ఇవ్వలేరా? అని అంటున్నారువాళ్ళు"

ఆ మాటలు వినగానే ఒక్కసారిగా నీరసించిపోయాడు కిరణ్. మూడు లక్షల రూపాయలంటే మాటలా? ఎంతో ఆశపడి, భార్యతో గొప్పగా చెప్పుకున్న ఉద్యోగం కాస్తా ఇలా చేజారిపోతుందనగానే మనసు బాధగా మూలగసాగింది కిరణ్‌కి.

ఆలోచనలో పడ్డ కొడుకు పరిస్థితిని గమనించి సుధామూర్తి తన ధోరణిలో "ఇప్పుడేం చేద్దామంటావు కిరణ్!" అని అడిగాడు అప్పుడే వంటగదిలోంచి వచ్చిన భార్య చేతికి భుజం మీది కండువా తీసి ఇస్తూ.

"అబ్బాయి ఉద్యోగం విషయం ఏమైందండీ?" అని అడిగింది విషయం తెలియని శాంతమ్మ.

"నీకు తరువాత చెవుతాను గానీ కాస్త కాఫీ ఉంటే పట్టుకురా!" అన్నారు.

"సరే" అంటూ వంటగదిలోకి వెళ్లింది శాంతమ్మ. అప్పుడన్నాడు కిరణ్.

"చేయడానికేముంది నాన్నగారూ? ఈ అవకాశానికి నీళ్లొదులుకోవడమే" అని.

"అంతేనంటావురా?" అన్నారు అప్పటికే సోఫాలో కూర్చుని కళ్లు రెండూ మూసుకుని వెనక్కి చేరబడి ఆలోచిస్తూ సుధామూర్తి.

"పోనీ ఒ పని చేయకూడదు నాన్నగారూ!" అన్నాడు ఏదో ఆలోచన మదిలో స్ఫురించిన కిరణ్.

గబుక్కున కళ్ళు తెరచి సోఫాలో నిటారుగా కూర్చుని "ఏమిటో చెప్పు?" అన్నారాయన.

"మీరు బ్యాంక్‌లోన్‌కి అప్లై చేయండి. లోన్ మొత్తం సొమ్ము, వడ్డీతో సహా నాకొచ్చే జీతంతో తీర్చొచ్చు"

"ఆలోచన బాగానే ఉంది గానీ అంత అప్పు నా ఉద్యోగాన్ని చూసి ఇవ్వరు. అయితే లక్షరూపాయలవరకూ ఇవ్వొచ్చు. మరి మిగతా రెండు లక్షల మాటేమిటి?"

"లక్షరూపాయలు లోన్ తీసి ఇవ్వడానికి మీరు రెడీయే కదా!" అడిగాడు కిరణ్.

"వారం రోజుల్లో నేను రెడీ చేస్తాను. నీకా అనుమానం అక్కర్లేదు. కానీ మిగతా రెండులక్షల విషయమే ఆలోచించు" అన్నారాయన.

కిరణ్ తీవ్రంగా ఆలోచించాడు.

ఎంత ఆలోచించినా అతడి చిన్ని మెదడుకి అంత పెద్ద మొత్తం ఎలా సంపాదించాలో తట్టలేదు.

అప్పుడు సుధామూర్తిగారే చెప్పారు.

"మీ మావగార్నే అడగరాదూ?" అని.

"ఆయన చేసే ఉద్యోగమే అంతంత మాత్రమైంది. అలాంటిది ఆయనెలా అంత మొత్తం సర్దగలరు?" అన్నాడు కిరణ్.

"ఆయన ఉద్యోగం చిన్నదేగానీ అంత డబ్బు అప్పుగా సంపాదించడానికి మనకు లేని అవకాశం ఆయనకి ఉంది అది చాలు. రెండుకాదు నాలుగు లక్షలన్నా అప్పు పుట్టిస్తుంది"

"ఏమిటి నాన్నగారూ? అది?"

"సొంతిల్లురా. మనకు లేనిది ఆయనకున్నది అదే కదా?"

"నిజమేననుకోండి, కానీ వాళ్లింటి మీద అప్పు చేయించడం బావుండదేమో నాన్నగారూ!" సంశయంగా అన్నాడు కిరణ్.

"అయితే నీ ఇష్టం. నీవన్నట్టే ఆ ఉద్యోగానికి నీళ్లొదిలి నిరుద్యోగిగానే సెటిలైపో" అంటూ లేచి తన గదిలోకెళ్ళిపోయారు సుధామూర్తి రుసరుసలాడుతూ. ఇక తప్పదనుకున్నాడు కిరణ్. అయిష్టంగానే మావగారింటికి బయలుదేరి వెళ్లాడు. పరిస్థితి నంతటినీ వివరంగా చెప్పాడు కాంతారావుగారికి.

ఆయన అల్లుడు చెప్పిందంతా విని "సరే బాబూ ఇల్లయినా, వస్తువులైనా మన అవసరాలకి వాడుకోవడానికేగా? అలాగే కానీ..." అన్నారు.

అన్న వారంరోజుల్లోనే ఇల్లు తాకట్టుకెళ్లడం, రెండువారాలకే కిరణ్ ఉద్యోగానికి వెళ్లడం జరిగిపోయాయి.

* * *

భోజనాలయ్యాక వంటగది సర్ది పాలగ్లాసుతో తమ బెడ్‌రూం వైపు వెళ్ళబోతూ మావగారి గదిలోంచి ఏవో మాటలు వినిపించడంతో టక్కున ఆగింది పద్మ.

"అవునండి నాకు తెలీకడుగుతున్నాను. మన కిరణ్ కొచ్చిన ఉద్యోగానికి మూడు లక్షల రూపాయలు కట్టాలంటున్నారు కదా? ఎవరికి కట్టారు?" అడిగింది శాంతమ్మ.

"ఇప్పుడీ వివరాలు నీవు తెలుసుకు తీరాలా?" ఎదురుప్రశ్నించారు సుధామూర్తి.

"అదికాదండి. ఆ ఉద్యోగానికి అంత మొత్తం

కట్టడం దండగంటున్నాడండి మా అన్నయ్య''

"కడితే దండగే!'' అన్నారు ధీమాగా సుధామూర్తి.

"అంటే?'' ప్రశ్నార్థకంగా చూస్తూ అడిగింది శాంతమ్మ.

"ఓసి పిచ్చిమొద్దూ! ఆ ఉద్యోగానికి నేను ఒక్క రూపాయి కూడా కట్టలేదు''

"మరి ఉద్యోగమెలా వచ్చిందండీ?''

"నా ఫ్రెండ్ ఇచ్చిన మాట ప్రకారమే వచ్చింది''

"మరి కోడలు పిల్ల నాన్నగారితో తమ ఇంటిని తాకట్టు పెట్టించి తీసుకొచ్చిన రెండులక్షలూ!?''

"నా దగ్గరే ఉన్నాయి''

భర్త సమాధానాలతో శాంతమ్మ బుర్ర గిర్రున తిరిగింది.

"మీరేం చెబుతున్నారో నాకస్సలు అర్థం కావడం లేదు'' అంది తల రెండు చేతులతో పట్టుకుని.

"అయితే వివరంగా చెబుతాను విను. అబ్బాయి ప్రేమించి పెళ్ళి చేసుకుని మనకు పైసా కూడా కట్నం రూపంలో దక్కకుండా చేశాడా?''

"అయితే?''

"ఆ డబ్బులు ఎలా రాబట్టాలా అని ఆలోచించి ఈ పథకం వేశాను. ఇలా కాకుండా ఆవేశపడి ప్రేమించిన అమ్మాయితో పాటూ వాడ్ని ఆరోజు ఇంట్లోంచి పొమ్మంటే ఒ పక్క కొడుకుని మరో పక్క సొమ్ముని నష్టపోయేవాళ్లం. అవునా కాదా?''

"మనబ్బాయి ఉద్యోగం కోసం వాళ్ళ ఇల్లు తాకట్టు పెట్టించడం పాపం కదండీ'' అంటున్న భార్య నోరు గబుక్కున మూసి "నువ్విక మాటాలా పెయ్. అబ్బాయి, కోడలు పిల్లా విన్నారంటే మన ప్లాన్ బెడిసికొడుతుంది'' అన్నారు నెమ్మదిగా.

అతడెంత నెమ్మదిగా అన్నా వినవలసిన కోడలు పద్మ విననే వింది. విని మ్రాన్పడిపోయింది.

★ ★ ★

వారం రోజులు పద్మ ముభావంగా ఉండడంతో కిరణ్‌కి అనుమానం కలిగింది. ఎప్పటికప్పుడు అడుగుదామనుకుంటూనే పని వత్తిడి వలన వాయిదా వేస్తూ వచ్చాడు. ఇప్పుడు పని భారం తీరి జోవియల్‌గా ఉండడంతో భార్య స్థితికి కారణం తెలుసుకోవాలనుకున్నాడు. అందుకే బెడ్‌పై దూరంగా జరిగిపడుకున్న పద్మపై చెయ్యి వేశాడు ఇటు తిప్పి అడగాలని. కానీ ఆమె ఆ చేతిని విసురుగా నెట్టేసింది. అయినా కిరణ్ ఊరుకోలేదు. ఈసారి భుజం గట్టిగా పట్టి తన వైపు తిప్పి

"ఏమిటి పద్మా! ఏమయింది నీకు? ఎందుకిలా వారంరోజులుగా ముభావంగా ఉంటున్నావు?'' అని అడిగాడు. దానికి పద్మ సమాధానం చెప్పలేదు. కానీ ముఖంలో కోపాన్ని ప్రదర్శించింది.

"భోజనం చేశావా?'' టాపిక్‌ని సడెన్‌గా మార్చి అడిగాడు కిరణ్.

ఇంత సడెన్‌గా భర్త మీద రెచ్చిపోయే అవకాశం వస్తుందనుకోని పద్మ విరుచుకుపడింది.

"మీ తండ్రీ కొడుకుల నిర్వాకం తలచుకుంటుంటే నా కడుపు వారం రోజులుగా భగభగమని మండిపోతోంది. ఇంకా ఆ కడుపునకు తిండి కూడా ఎందుకు లెండి దండగ'' అంది.

"తండ్రి కొడుకు నిర్వాకమా? అంటే నేనూ, మా నాన్నగారూనా? ఏం చేశాం?''

"తెలియకే అడుగుతున్నారా?''

"తెలిసే అడుగుతున్నాననుకో. చెప్పు!''

"పెద్ద ఆదర్శమూర్తిలా నన్ను వివాహం చేసుకుని, ఆదరణ నటిస్తూ కట్నం అక్కరలేదని నన్ను ఆహ్వానించి, మా నాన్నగారితో ఇల్లు కుదువ పెట్టించి...''

గలగల మాట్లాడుతున్న భార్య మాటలకు పకపకమని నవ్వాడు కిరణ్.

"నవ్వకండి. నాకు ఒళ్ళు మండిపోతోంది''

"మంట కడుపునుండి ఒళ్లంతా వ్యాపించిందన్నమాట''

"వెటకారం కూడానా?''

"వెటకారం కాక ఈ మాత్రానికేనా? నా తత్వం నీకు బాగా తెలుసు. తానొవ్వక నొప్పించక బ్రతికే వాడే ధన్యుడని నమ్మేవాడినని అందుకే నాకు ఉద్యోగం ఇప్పించిన అంకుల్ ద్వారా నిజం తెలుసుకున్నాను. మా నాన్నగారు వేసిన ప్లాన్నీ మీ నాన్నగారికి అంతా వివరంగా చెప్పాను. ఆ ఇంటిపై తీసుకున్న రెండులక్షల అప్పుని వడ్డీతో సహా నేను తీర్చడానికి ఒప్పించానే గానీ నీవనుకుంటున్నట్లు మీ నాన్నగార్ని ఇరకాటంలో పెట్టి దోచుకునే ప్రయత్నం నేను చేయలేదు. కావాలంటే ఇప్పుడే వెళ్ళి మీ నాన్నగార్ని అడిగి నీ డౌట్ క్లారిఫై చేసుకో...'' అని అనగానే పద్మ గబుక్కున భర్త చేతులు పట్టుకుని "నన్ను క్షమించండి. మిమ్మల్ని అపార్థం చేసుకున్నాను'' అంది.

"మన మధ్య ఆలింగనాలే గానీ అపార్థాలకు తావు లేదు'' అంటూ పద్మను దగ్గరికి తీసుకున్నాడతం. ఆమె అతడి గుండెపై ఒదిగిపోతూ సిగ్గుల మొగ్గయింది.

★



## ప్రధానపాత్ర

డబ్బెవరికి చేదు? సినీరంగంలోకి ప్రవేశించాక పాత్రలతో పాటూ డబ్బులు కూడా ప్రధానపాత్ర వహిస్తాయి. 'డబ్బులు ముఖ్యమా? పాత్ర ముఖ్యమా?' అని లారాదత్తాని అడిగితే చాలా చెప్పుకొచ్చింది. 'ఈ రెండింటిలో పాత్రల స్వభావం, నటనకే నేనెక్కువ ప్రాధాన్యత ఇస్తాను. అయితే మనం పోషించేవి మంచి పాత్రలైనప్పుడు డబ్బులు వాటంతటవే వస్తాయి. వాటి గురించి ఆలోచించనక్కర్లేదు' అంటున్న లారా ఇండస్ట్రీలోకొచ్చాక చాలా నేర్చుకున్నట్టుంది అంటున్నారంతా.

